విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - భీమిలి : బ్రాంచ్ లైబ్రరీ భీముని పట్నం శాఖా గ్రంథాలయంలో డేట్ 16.11.2024. ముఖ్య అతిథులుగా చంద్రశేఖర్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మరియు మాస్టర్ పీ. రాజేంద్ర ప్రసాద్ విచ్చేసి విద్యార్థులకు పుస్తక ప్రదర్శన చేయడం జరిగింది. కలసాహితి రచయత కధసాహితీ ఆధ్వర్యంలో కవి సమేళనం కథ పతనం విద్యార్థులు మరియు గ్రంథాలయాల అధికారి పాల్గొన్నారు. పిల్లలకు చాక్లెట్స్ బిస్కెట్ పంచడం జరిగింది.

జీఓ 77 రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్ర వ్యాప్తంగా 18 యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా 32వ మహాసభలు 16, 17 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్, జైల్ రోడ్డు, అంబేద్కర్ సర్కిల్, ఎల్ఐసి బిల్డింగ్ మీదుగా తిరిగి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకూ విద్యార్థులతో భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తీవ్రంగా ఖండించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. శ్రీను, యు. నాగరాజు మాట్లాడుతూ జీఓ నెంబర్ 77 వల్ల ప్రైవేట్ పిజి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారాని అన్నారు. స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ రూ. 3 వేల కోట్లు పైగా పెండింగ్ ఉన్నాయని వాటిని, విడుదల చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీఓ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందడం లేదని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ మెస్ బిల్లులు గత 8 నెలల నుంచి పెండింగ్ లో న్నాయని, ఈ ప్రభుత్వాలు పేద విద్యార్థుల పక్షాన ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో అర్థమవుతుందన్నారు. ఈ అంశాలన్నీ 17 తారీన ఆంధ్ర యూనివర్సిటీ టీ.ఎల్.ఎన్. హాలులో జరిగే ప్రతినిధుల సభలో చర్చించి ఒక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అలాగే జిల్లా నూతన నాయకత్వం ఎన్నుక జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు కిరణ్, గ్రేస్ ప్రకాష్, పురుషోత్తం, శేఖర్, సింహాచలం, హేమానంద్, భవాని, సోనియా, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖలో దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 18, 19వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రాంతీయ స్థాయి సదస్సు జరుగుతుందని, దీనికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలు, చేపడుతున్న ప్రాజెక్టులు తదితర అంశాలపై సదస్సు జరుగుతుందని, దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుంచి వ్యవసాయ రంగ నిపుణులు, అధికార ప్రతినిధులు సుమారు 70 మంది భాగస్వామ్యం కానున్నారని తెలిపారు. 18వ తేదీ తొలి రోజు స్థానిక రాడిసన్ బ్లూ హెటల్ లో వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు, సంస్కరణలు, నూతన వంగడాలు, నూతన వ్యవసాయ విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై చర్చ ఉంటుందని, భవిష్యత్తు కార్యాచరణపై మేధోపరమైన చర్చ సాగుతుందని పేర్కొన్నారు. రెండో రోజు 19వ తేదీన భీమిలి మండలం మజ్జిపేట గ్రామంలో వ్యవసాయ రంగ నిపుణులు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారని, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఇతర విధానాల ద్వారా పంటల సాగును పరిశీలిస్తారని వివరించారు. అదే గ్రామంలో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, అలాగే డ్రోన్ ల వినియోగం, ఆవశ్యకతను తెలిపే విధంగా డెమో ఉంటుందని వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, కేంద్ర, రాష్ట్రాల వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయి పర్యటన రోజున ప్రత్యేక వాహనాల ద్వారా నిపుణులను, అధికారులను మజ్జిపేట తీసుకెళ్లాలని అక్కడ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతాపరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ చేయాలని చెప్పారు. సమావేశంలో ఏడీసీపీ రాజ్ కమల్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, వ్యవసాయ ఉన్నతాధికారులు, స్థానిక వ్యవసాయ శాఖ జేడీ అప్పలస్వామి, డీడీలు, ఏడీలు, లైజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రినాధుని దర్శించుకున్న భారత ప్రభుత్వ డిఫెన్స్ సర్వీసెస్ కార్యదర్శి ఆర్థిక సలహాదారు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారిని సుగతా ఘోష్ దస్తి దార్, ఐ.డి.ఏ.ఎస్, భారత ప్రభుత్వ కార్యదర్శి ఆర్థిక సలహాదారు డిఫెన్స్ సర్వీసెస్ విశాఖ పట్నం దర్శించుకున్నారు. సూపరిండెంట్ జి.ఎస్.కే ప్రసాద్ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ పర్యవేక్షణ అధికారి ప్రసాద్ స్వాగతం స్వామివారి ప్రసాదాలు అందజేశారు వీరితో వి ఆర్ ఓ మణికంత తదితరులు ఉన్నారు.

పల్లె పండగలో రోడ్లకు మహర్దశ ఎంపీడీవో జానకి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో పంచాయతీలలో రోడ్లకు మహ ర్దశ ఏర్పడింది. ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో పల్లె పండుగలో భాగంగా రామవరం లో బీటీ రోడ్డుకు 60 లక్షలు, సిమెంట్ రోడ్డు పనులు అలాగే మామిడిలోవ 60 లక్షల రూపాయలు, దబ్బంద 80 లక్షల రూపాయలు, తర్లువాడ సిసి రోడ్లకు 52 లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, పంచాయతీలో శని వారం మండల ఎంపీడీవో జానకి ఆకస్మిక పర్యటన చేశారు అందులో భాగంగా రోడ్లు పరిశీలన చేసి నాణ్యత కూడిన రోడ్లు నిర్మించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ఆఫీసర్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 60వా వార్డ్ శ్రీహరిపురం జోహార్ నగర్లో ని వీ టి కాలేజ్ రోడ్ సమీపంలోని ఎక్స్ నేవీ ఉద్యోగి సందీప్ (35) అనే యువ కుడు ఇంట్లో ఫ్యానుకు. ఉరివేసుకొని మృతి చెందాడని ఆయనకు భార్య పిల్లలు ఉన్నారని తెలుస్తుంది దీనిపై పోలీసులకు సమాచారా అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భారీ వేతనంతో గీతం విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థుల సత్తాను చాటుతున్నారు. పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులకు భారీ వేతనంతో ఉద్యోగాలు లభించాయి. ప్రాంగణ నియామకాలు జరిపిన ప్రముఖ సంస్థ పేపాల్ గీతం విద్యార్థికి రూ.36 లక్షల వార్షిక వేతనం ప్రకటించగా మరో ప్రముఖ సంస్థ జె.పి.మోర్గాన్ రూ. 19 లక్షల వార్షిక వేతనాన్ని, డార్విన్ బాక్స్ రూ.16 లక్షల వార్షిక వేతనాన్ని ప్రకటించాయని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ ఎస్.వంశీకిరణ్ సోమయాజుల తెలిపారు. స్టేట్ స్ట్రీట్ కార్పోరేషన్, డెల్లాయిట్, మూసిగ్మా, బోష్, మైక్రాన్, తేజాస్ నెట్‌వర్క్స్, ప్రిన్సిపల్ గ్లోబల్ సర్వీసెస్, సింక్రోని, యాక్సెంచూర్‌లు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఇప్పటి వరకు 300 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వీటిలో ఒక్క యాక్సెంచూర్ కంపెనీలోనే 177 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు.

ఎస్సీ సబ్ ప్లాన్ బడ్జెట్ పెంచండి : విదసం డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : గత ప్రభుత్వం రద్దు చేసిన అన్ని సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, బడ్జెట్ కేటాయింపులు పెంచి తదనుగుణంగా ప్రధాన బడ్జెట్ అంచనాలు మార్చాలని విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సవరణలు ప్రతిపాదిస్తూ శనివారం పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మూసివేసిన ఎస్సీ కార్పొరేషన్ తెరవడం సంతోషమే అన్నారు. కేవలం 341 కొట్లు కేటాయించడం సరికాదని, 1,000 కోట్లకు పెంచాలన్నారు.. విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేస్తూ విద్యుత్ బడ్జెట్ కు 17 వేల కోట్లు కలిపి 25వేల 115 కోట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీల ఉచిత విద్యుత్తు ను 300 యూనిట్లకు పెంచి ఆ బడ్జెట్ ను 450 కొట్లు గా మార్చాలన్నారు. పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం, చంద్రన్న పెళ్లి కానుక, భూమి కోనుగోలు వంటి ఇతర పథకాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. మొత్తం సాంఘిక సంక్షేమశాఖ కు సబ్ ప్లాన్ వాటా మొత్తం 34,228 కోట్లకు పెంచాలన్నారు. ధరల నియంత్రణకు ప్రైస్ కంట్రోల్ ఫండ్‌కి 4 వేల కోట్లు సాదారణ వెల్ఫర్ నిదికి మారో 1,000 కోట్లు కేటాయించాలన్నునారు. 10 సవరణలను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ప్రకటించారు. సబ్ ప్లాన్ నోడల్ కమిటీల్లో దళిత సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఇవన్నీ సభలో అడిగే అవకాశం ఉన్న ప్రతిపక్షం సభకు రానని అలిగి కూర్చోవడం ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. తక్షణమే వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోడ దాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఎస్పీ, ఏఐడీఆర్ఎఫ్, డిహెచ్‌పిఎస్, కేవిపిఎస్, కేఎన్‌పిఎస్, భీమ్ సేన్ వార్, అలుమినా, ఆర్‌కేపి, డికే ఎసెస్, డిహెచ్ఎస్ ఎస్, దళిత సేన తదితర సంఘాల నుండి ఎన్ రాజు, పట్టా రమేష్, వేణు గోపాల్, గొల మాల అప్పారావు, కే.చిన్నారావు, రాజేంద్ర ప్రసాద్, ఎమ్ కోటి, మంగ వేణి మాట్లాడారు. విదసం నాయకులు జాజి ఓంకార్, నిర్మల, కస్తూరి వెంకట రావు, గుడి వాడ ప్రసాద్, కుమార్, బాస్కర్, రాజు, ఈశ్వర్, మహేష్ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి సాంప్రదాయ, కళలు చాలా విశిష్టమైనవి

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం కళా సేవ పీఠం బాలల దినోత్సవం పురస్కరించుకుని గోపాల పట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కళలు వాటి ఆవశ్యకత పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా కళా సేవ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయ, కళలు చాలా విశిష్టమైనది వాటి ప్రాముఖ్యత, వాటి గొప్పతనం తర తరాలుగా మన భారతీయుల జీవన శైలిలో ఒక భాగంగా ఉంటున్నాయి వాటిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత నేటి సమాజంలో విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరికి మన సంస్కృతి సంప్రదాయ కళలపై అవగాహన పెంపొందించాలని అన్నారు. గోపాలపట్నం హై స్కూల్ హెచ్.ఎం. వేణుగోపాల్ ప్రసంగిస్తూ కళా సేవ పీఠం వారు చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముందుగా వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మా పాఠశాలలో విద్యార్థులకు కూడా పోటీలు నిర్వహించి సంస్కృతి సంప్రదాయాలకు నేడు కళా సేవ పీఠం వారి ప్రాముఖ్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గొరపల్లి బంగా రాజు ప్రసంగిస్తూ నేటి తరం యువత పాశ్చాత్య పోకడలు పై దృష్టి పెట్టి మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు విస్మరిస్తున్నారని ఇలాగే కొంతకాలం పోతే మన కళలు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఈ విషయమై విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థి మన కళలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించే వాటి పురోగతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

పోటీ పరీక్షల్లో విజయమే అంతిమ లక్ష్యం కావాలి
జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పోటీ పరీక్షల్లో విజయం సాధించే దిశగా ప్రిపరేషన్ ప్రయాణం కొనసాగాలని, ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో విరమించకూడదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ డీఎస్సీ అభ్యర్థు లనుద్దేశించి పేర్కొన్నారు. ప్రణాళికాయుతంగా చదువుకోవాలని, విజయం సాధించే వరకు విశ్రమించకూడదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఎంవీపీ కాలనీ బీసీ స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతులను శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకొని కష్టపడి చదివితే సానుకూల ఫలితాలు వస్తాయని, ఆ దిశగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ప్రణాళికాయుత కృషి చేయాలని హితవు పలికారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథాకానివ్వ కూడదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకొని డీఎస్సీలో విజయం సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ క్రమంలో కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ లోని వివిధ విభాగాలను సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెద్ద గంట్యాడ గ్రంథాలయంలో ఈరోజు తేదీ 16 - 11 - 20 24 న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా గ్రంథాల యంలో గ్రంథాలయాధికారి పి.వి.రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ శ్రీ శ్రీనివాస రావు గారు 1,శ్రీ కె. రమణజీవారు 2,చేతుల మీదగా గ్రంథాల ఉద్యమకారులు శ్రీ పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు గారు, వారు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ఆవిష్కరణ చేయడం జరిగింది. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఎంతో ప్ర యోజనాలు విద్యార్థులకు ఉపయోగపడతాయి. ఇంటికి పట్టుకెళ్ళడానికి ప్రతి ఒక్క విద్యార్థి నెంబర్ షిప్ తీసుకుని ఇంటికి చదువుకోడానికి ఇస్తారు.అని అన్నారు. కె.రమణజీ మాట్లాడుతూ గ్రంథాలయం వలన ప్రతి ఒక్కరు ఆదివారం ఒక రోజున వచ్చింది గంట చదువుకున్నచో మీకు ఉపయోగపడుతుంది. ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమ కారులను పోరాటాలు చేసి గ్రంథాలయానికి ప్రాణం పోసిన జాతీయ ఉద్యమకారులు వాళ్ళు వలన గ్రంథాలయాలు ఈ విధంగా ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుంది. అని మాట్లాడారు .మరియు సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు ఆరు, ఏడు,తరగతులకు చదవడం మాకు ఇష్టం అను అంశం మీద పోటీ, ఎనిమిది తొమ్మిది, పది తరగతులకు సెల్ ఫోను వద్దు -పుస్తకం ముద్దు అను అంశం మీద తగిన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు మండల లో వివిధ స్కూల్లో విశాఖ విమల విద్యాలయం, హై స్కూల్ నడుపుర్, లైఫ్ వై స్కూల్ విద్యార్థులు సంఖ్య 118 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ చదువు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం భారి నుండి గ్రామాలను కాపాడండి
అసెంబ్లీలో ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గంలో కాలుష్య బారిన పడిన పరవాడ మండలం తాడి, మూలస్వయం భువరం గ్రామా లను కాపాడాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రభుత్వానికి విన్నవించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ప్రస్తావించారు. ఫార్మా కంపెనీలు విడిచిపెడుతున్న వ్యర్థ జలాలను అరికట్టాలని, ఎన్‌టిపిసి, హిందూజా కంపెనీలకు చెందిన కొన్నివేల బొగ్గు యాష్ లారీలు గ్రామాల మధ్యలో వెళ్తూ గ్రామాలను కాలుష్యం బారిన పడవేస్తున్నాయని వివరించారు. ఈ సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వాలకు విన్నవించినా స్పందనలేదని కూటమి ప్రభుత్వం స్పందించి ఆయా గ్రామాల ప్రజలను కాలుష్యం బారి నుండి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కూటమి నాయకులు ఓ ప్రకటన విడుదల చేసారు.

ఉల్లాస కార్యక్రమాన్ని యజ్ఞంలా చేయాలి

విశాలాంధ్ర - పద్మనాభం : ఉల్లాస కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేయాలని పద్మనాభ మండల పరిషత్ అధ్యక్షులు కే రాంబాబు అన్నారు. పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో వెలుగు కార్యాలయంలో శనివారం కేంద్రం ప్రభుత్వం తలపెట్టిన వలస కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ద్వారా 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వరకు ఉన్న ప్రతి ఒక్కరూ నిరక్షరాశులుగా ఉన్న ప్రతి ఒక్కరూ అక్షరాసులుగా మార్చాలని ఆయన అన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపికైన విద్యా బోధకులు వారికి సమీపంలో ఉన్న నిరక్షరాశులను పది మందిని గుర్తించి వారికి ప్రతిరోజు రెండు గంటలపాటు విద్యా బోధన చేయాలని ఇలా చేసిన బోధకులకు ఎటువంటి పారితోషకం లేకపోయినా వారికి అప్పగించిన పదిమందిని నిరక్షరాస్యల నుండి అక్షరాసులుగా మార్చిన వారికి ప్రభుత్వం నుండి ధ్రువ పత్రాలు అందజేస్తామన్నారు. ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో 22 గ్రామపంచాయతీల్లో 1608 మందిని నిరీక్ష రాశులను మొదటి దశగా గుర్తించామన్నారు. వీరికి విద్యా బోధకులుగా 161 మంది ని మహిళా సంఘం గ్రూపు నుండి వాలంటీర్లుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయి రమేష్. ఎంపీడీవో సూపరెంటెంట్ ఉమా. డిఆర్‌డిఏ కార్యాలయం నుండి శిక్షకురాలుగా వెంకటలక్ష్మి. మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పి.సూరమ్మ. పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు 25న ఎంపిక

విశాలాంధ్ర - విశాఖ : విజయవాడలో డిసెంబరు 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సాహి త్య, సాంస్కృతిక యువజ నోత్స వాల్లో పాల్గొనాలనుకునే వారి కోసం ఈ నెల 25 వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖ అల్లిపురం సిపిఐ కార్యాలయంలో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ, అరసం, ఏఐవైఎఫ్, ఏఐ ఎస్ఎఫ్, ప్రజానాట్యమండలి నాయకులు తెలిపారు. అల్లిపురం సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళలు, సాహిత్యం పట్ల అభిరుచి, మమకారం ఉన్న నేటి తరం యువకులను ప్రోత్సహించేందుకు యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆధునిక తెలుగు సమాజం ఎదుర్కొంటున్న పలు సామాజిక రుగ్మతలను ఎత్తిచూపి, పరిష్కార మార్గాలను చూపించేవి ప్రజా కళారూపాలని పేర్కొన్నారు. ఆ నేపథ్యంలో ఆసక్తి గల యువ రచయితలని, కళాకారులను గుర్తించేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే పలు పోటీలలో ప్రతిభగలవారిని గుర్తించి వారికి మరింత మెరుగైన శిక్షణ ఇస్తామని అన్నారు. ఇది రోగగ్రస్తమవుతున్న సమాజానికి సాహిత్య కళారంగాలు అందించే అవసరమైన సాంస్కృతిక చికిత్స అని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుతరావు, అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి వై రాంబాబు, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి యు నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎన్ అప్పన్న తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకుడు జి కాసులరెడ్డి, బి చిరంజీవి, ఏ దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం : స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : ప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యమని జీవీఎంసీ 72వ వార్డు కార్పొరేటర్ ఏ జె స్టాలిన్ అన్నారు. 72 వ వార్డు పరిది విద్యానగర్‌లో శనివారం 71వ వార్డు కార్పొరేటర్ రాజానా రామారావుతో కలిసి బోర్ వెల్ స్టాలిన్ ప్రారంభించారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ వార్డు పరిది లో ప్రజల మౌలిక సౌకర్యాల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కుల ఏర్పాటుతో పాటు తాగు నీటి కోసం బోర్ వెల్ ను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు టిడిపి నాయకులు సాలాపు రామారావు, వార్డు పెద్దలు సత్యనారాయణ, మహిళా నాయకులు సంద్రన లక్ష్మి, కోసి రెడ్డి లక్ష్మి, అనూరాధ పాల్గొన్నారు.

చిరువ్యాపారస్తులను అక్రమంగా తొలగించడం అన్యాయం..

22వ వార్డు కార్పొరేటర్ మూర్తి యాదవ్‌పై చర్యలు తీసుకోవాలి సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జివిఎంసి 22వ వార్డులో గత ఇరవై నెలలుగా జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారస్తుల బడ్డీలను, తోపుడుబండ్లను అక్రమంగా తొలగించడానికి స్థానిక జనసేన కార్పొరేటర్ పీతలమూర్తియాదవ్ పూనుకోవడం అన్యాయం. తక్షణమే మూర్తియాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చిరువ్యాపరస్తులకు ఉపాధి రక్షణ కల్పించాలని సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ కార్యదర్శి వి.కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవరూ లేని సమయాన్ని చూసి శనివారం వేకువజామున 4 గంటలకే పోలీస్ బలగాలతో జివిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులను రప్పించి అన్యాయంగా బడ్డీలను, తోపుడుబండ్లను తొలగించారని, తీసుకువెళ్ళిన బడ్డీను, బండ్లను యంత్రాలతో తుప్పు తుప్పు చేసి ధ్వంసం చేసారన్నారు. ఈ చర్యలను ఖండిస్తూ కార్మికులంతా మూర్తి యాదవ్ ఇంటికి వెళ్ళడానికి ప్రయత్నం చేస్తే పోలీసులు అడ్డుకున్నారని, మూర్తియాదవ్ ఎక్కడదాగున్నాడో బయటకు రావాలని, మా ఉపాధిని దెబ్బ తీసిన మూర్తియాదవ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. కళాభారతి నుండి మూర్తి ఇంటికి ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు మాట్లాడుతూ కళాభారతి రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నందని చెప్పి 30ఏళ్లుగా జీవనం పొందుతున్న కార్మికులను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. గత 10నెలలు వీరి ఉపాధిని తొలగించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టుకు వెళ్ళి అత్యవసర సర్వీసులకు ఆటంకంగా ఉన్నాయని, వెండిరగ్ జోన్‌ను ఉల్లంఘిస్తూ ఆక్రమించి చిరువ్యాపారాలు చేపడుతున్నారని కోర్టుకు తెలపడంతో ఆక్రమించిన వాటిని తొలగించండని జివిఎంసి అధికారులకు నోటీసులు ఇచ్చింది. ఆక్రమించడానికి ఇక్కడ వెండిరగ్ జోన్ లేదు. పైగా శాంతి భద్రతలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇది ఆయనవార్డే కాకుండా హైవేపైన, శివాజీపార్కు రోడ్డులో కూడా తొలగించడానికి పూనుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎక్కడవారికి అక్కడ హాకర్‌జోన్ ఏర్పాటు చేయాలి. ఐడి కార్డులు ఇచ్చి ఉపాధి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. చిరువ్యాపారస్తులకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. లేదంటే తూర్పు నియోజకవర్గం లో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా గులిగిందాల లావణ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 58 వ వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ ఆధ్వర్యంలో అవార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి విశాఖ పశ్చిమ ఇంచార్జి డాక్టర్ మల్లవిజయప్రసాద్, గాజువాక మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి తిప్పల గురుమూర్తి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా లావణ్య కు శుభాకాంక్షలు తెలిపి ఆమె ముందుకు మరిన్ని పెద్ద పదవులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్స్ బల్ల లక్ష్మణ్ రావు, పివి సురేష్, గుండపు నాగేశ్వరావు నాయకులు ధర్మాల వేణుగోపాల్ రెడ్డి, పెద్దాడ రమణ, గోందేశీ సత్యనారాయణ రెడ్డి, చుక్క వరలక్ష్మి, ఎదురు రాజు, శ్రీరామ్ మూర్తి, బాబీ, గొర్లె శ్రీను, చిన్న, పెద్దాడ అప్పలరాజు, రవి, గుమ్మిడి సత్యనారాయణ,దొడ్డి సతీష్, కృష్ణ అప్పారావు, అనంత్, నారాయణ రెడ్డి, చిన్న రెడ్డి, పిలక రమణ, కోట కృష్ణ, గిన్నె శ్రీను, రత్నం, శేఖర్, స్మాల్ రెడ్డి, కృష్ణ మూర్తి, సొలమాను రాజు, సుబ్బలక్ష్మి, భాగ్య, గౌరీ, కొండబాబు, గోవిందా, రాము, సింహాచలం, అప్పారావు, సత్యనారాయణ, రామారావు, రమణ, జగన్నాథం, రాంబాబు, కన్నబాబు, వనమాడ అప్పలరాజు రేవల్ల సత్యనారాయణ, సంపత్, ఖాన్, గౌరీ, పెంటరావు,తోకదా రాము, జాయినాథ్, గురునాద్, సత్తిరాజులు, రజక సంఘ నాయకులు, నాయీబ్రాహ్మణ అధ్యక్షులు అప్పలరాజు, చంటి సూర్యారావు, హనుమంత్ రావు, వర్మ, నరేష్, పత్ని రావు, సత్తిబాబు, కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డు జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40 వ వార్డు షిప్ యార్డ్ గాంధీగ్రామ్ శాఖా గ్రంథాలయాధికారి బడ్డుకొండ కనకరాజు ఆధ్వం్యంలో.. 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా.16వ తేదీ శనివారం గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గాంధీగ్రామ్ షిప్ యార్డ్ కాలనీలో నున్న జీవీఎంసీ, జీవీ నిలయం, హై స్కూల్, జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ల్లో పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

చాత్రోపాధ్యాయులకు ద్వితీయ సెమిస్టర్ అంత్య ప్రయోగ పరీక్షలు

విశాలాంధ్ర - భీమిలి : భీమునిపట్నం ప్రభుత్వ చాత్రో పాధ్యాయులకు ఆరు పాఠశాలలలో ద్వితీయ సెమిస్టర్ అంత్య ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నారని డైట్ ప్రిన్సిపల్ తెలియజేశారు. స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్టలో డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు మరియు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో అంతర్గత, బాహ్య పరిశీలకులుగా డైట్ చాత్రోపాధ్యాయులకు అంత్య ప్రయోగ పరీక్షలు తెలుగు మరియు గణితంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన, తక్కువ ఖరీదు తో కూడిన బోధనాభ్యసన సామాగ్రిని పాఠశాలలో ప్రదర్శించారు. చాత్రాపాధ్యాయులకు సారు పల్లి త్రినాధరావు మార్గదర్శిగా వ్యవహరించారు. సలహాలు, సూచనలతో అంచే ప్రయోగ పరీక్షలు విజయవంతమయ్యాయని రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. 2, 3, 4, 5 తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన ద్వారా ప్రయోగ పరీక్షలు నిర్వహించారు. చక్కని బోధనతో చాత్రోపాధ్యాయులు మంచి ప్రదర్శన చేశారని ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి, బుగత మల్లిక పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - పెందుర్తి : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పెందుర్తి శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని బి.సూర్యకళ తెలియజేశారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్, లార్డ్ స్కూల్, శ్రీ చైతన్య, శ్రీ ప్రకాష్ పాఠశాల నుండి 380 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా డిప్యూటీ తాసిల్దార్ శివాజీ పట్నాయక్, పర్యవేక్షకులుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్ జానకి రామ్ నాయుడు,గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ పెతకం శెట్టి భూలోకరావు, కార్యదర్శిఆడారి రామకృష్ణ, జిల్లా పరిషత్ హై స్కూల్ సీనియర్ టీచర్ జగదీష్ మాస్టర్,లక్ష్మీ తేజ, గవర్నమెంట్ హై స్కూల్ మాస్టర్ ఎం.ప్రసాద్‌రావు వ్యవహరించారని తెలిపారు. అనంతరం విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞను గ్రంథాలయ అధికారిని బి సూర్యకళ చేయించారు.

ఎస్ఓఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో విజయ్ కుమార్

విశాలాంధ్ర - పద్మనాభం : ఎస్ఓఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం ద్వారా కురపల్లి గ్రామంలో 84 విద్యార్థులకు ఎడ్యుకేషనల్ మెటీరియల్ స్కూల్ బుక్స్, బాక్స్ స్టేషనరీ మెటీరియల్ను పద్మనాభం మండలం ఎంపీడీవో ఎం విజయకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి పిల్లలకు ఎడ్యుకేషన్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన పిల్లలు తల్లిలతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు విద్య ద్వారా మాత్రమే ఉన్నతంగా అభివృద్ధి సాధించగలరని, సమాజంలో ప్రస్తుతం అసాధ్యం కానిది ఏదీ లేదు అని, పట్టుదల క్రమశిక్షణ ఉంటే పిల్లలు మంచి పౌరులుగా తయారై ఉన్నత స్థాయికి ఎదుగుతారని, ఇంట్లో పేరెంట్స్ కూడా క్రమశిక్షణతో ఉంటే తల్లిదండ్రుల ద్వారా మంచి విషయాలు అలవాటు చేసుకుంటారని చెప్పినారు. ఎస్ ఓ ఎస్ చేస్తున్న ఈ కమ్యూనిటీ సేవలు పిల్లలు వినియోగించుకొని మంచి పౌరులుగాను, ఉద్యోగులుగాను, మరియు తల్లులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించి గ్రామానికి మన మండలానికి అలాగే మన జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించినారు. ప్రోగ్రాం మేనేజర్ కే దుర్గరాజు మాట్లాడుతూ ఎస్ ఓ ఎస్ అమలు చేస్తున్న ఆర్థిక సహకారంతో కుటుంబం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు, పిల్లలకు ట్యూషన్స్ తరగతులు, న్యూట్రిషన్ సపోర్ట్ ,కెపాసిటీ బిల్డింగ్, పేరెంట్స్ స్కిల్స్, ఫస్ట్ ఎయిడ్ ,కెరియర్ గైడెన్స్ మీద, అదే విధంగా సమాజంలో బాలల హక్కుల పట్ల అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు ఎస్ఓఎస్ చేస్తున్నదని వివరించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శ్రావణి విభూలా, యానిమేటర్ శ్రీమతి చందక జానకి సుమారు వందమంది తల్లులు పిల్లలు హాజరైనారు.

నేడే శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం కనమార్ గ్రామ పంచాయతీ పరిధిలో గోరింటా, ఎర్రవానిపాలెం, సింహాద్రిమెరక, అరిగి మెరక, లో గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ విగ్రహ ప్రతిష్ట ఆదివారం జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపారు. అందులో భాగంగా ఆలయం వద్ద కోలాటం, తప్పిడేగుళ్ళు, బాల సరస్వతి నృత్య కళామందిర్ వారిచే ప్రదర్శనలు సంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించబడతాయని గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని అలాగే ఆదివారం ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు ప్రజలు కోరుతున్నారు.

రామోజీ గ్రూపు నుంచి సూపర్ ఫుడ్ 'సబల' మిల్లెట్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం : రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు 88వ జయంతి సందర్భంగా, రామోజీ గ్రూపు భారతదేశపు 'సూపర్ ఫుడ్' అయిన సబల మిల్లెట్స్ (తృణ ధాన్యాలు) ఆహార ఉత్పత్తులను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి మాట్లాడుతూ, "తృణ దాన్యాల్లోని సంపూర్ణతను, ఆరోగ్యకరమైన జీవనానికి హామీ ఇస్తుందన్నారు. సంప్రదాయ భారతీయ ఆహార పదార్థాలు, ఆధునిక వంటల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించటానికి విస్తృతమైన పరిశోధనల ద్వారా రూపొందించిన సమతుల్య ఆహారం ఇది అన్నారు. మంచి రుచితో నాణ్యమైన పోషక పదార్థాలను ఆవిష్కరించాలనే మా దృఢ సంకల్పాన్ని ఇది నిదర్శనం అన్నారు. రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకులు రామోజీ రావు 88వ జయంతి సందర్భంగా ఈ మిల్లెట్ శ్రేణి ఆహార ఉత్పత్తులను తీసుకురావడం ఎంతో గౌరవం అన్నారు. ఆ తర్వాత బ్రాండ్ లోగో, బ్రాండ్ ఫిల్మ్, ఈ కామర్స్ వెబ్‌సైట్ www.sabalamillets.comను ఆవిష్కరించారు.

జాతీయ సాహస శిక్షణా శిబిరానికి ఏయు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆంధ్ర విశ్వ విద్యా లయం జాతీయ సేవా పథకానికి చెందిన పది మంది విద్యార్థులు జాతీయ సాహస శిక్షణా శిబిరానికి ఎంపికయ్యారు. ఈ నెల 21 నుంచి 29వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ లోని మనాలిలో జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి వీరు హాజరవుతారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఏయూ ఉపకులపతి ఆచార్య జి. శశిభూషణరావు తన కార్యాలయంలో అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ పల్లవి పాల్గొంటారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి శశిభూషణరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు బృంద నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని అన్నారు కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ. ఎన్ ధనంజ రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్. హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఏయూ ప్రతిష్టను పెంపొందించండి

విశాలాంధ్ర - విశాఖపట్నం : క్రీడల్లో ప్రతిభ చూపుతూ విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచాలని ఏ.యూ విసి ఆచార్య జి. శశిభూషణరావు అన్నారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ కు వెళ్తున్న విద్యార్థులను ఆయన అభినందించారు. క్రాస్ కంట్రీ మెన్, వుమెన్ క్రీడా బృందాలు బయలుదేరి బెంగళూరుకు వెళ్ళనున్నాయి. ఈ సందర్భంగా వీరిని ఈరోజు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్. విజయమోహన్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామకృష్ణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, బాక్సింగ్ కోచ్ ఐ.వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - ఆనందపురం : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా శనివారం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పాటల పోటీలు నిర్వహించారు. ఆధునిక కవులు గురించి వారి రచన శైలిల గురించి విద్యార్థులుకు వ్యాసరచన, చిత్రాలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బివిఎస్ అప్పారావు, హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు మహేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మల్కాపురం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయాల అభివృద్ధిలో యువత పాత్ర పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మల్కాపురం హైస్కూల్ విద్యార్థులు, మల్కాపురం జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమంపై గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ ప్రసంగించారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన ఎస్.ఆర్. రంగరాజన్, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కె.సత్తిరాజు, మల్కాపురం హైస్కూలు ఉపాధ్యాయురాలు ఉమ మరియు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎకనామిక్స్ అధ్యాపకులు మహేష్ తదితరులు ప్రసంగించారు.

ఆంధ్ర యూనివర్సిటీలో స్వచ్ఛతకి సేవ

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ జాతీయ సేవా పథకం యూనిట్ 2 ఆధ్వర్యంలో ఈరోజు స్వచ్ఛత కే సేవా కార్యక్రమాన్ని ఆంధ్ర యూనివర్సిటీలోని కేంద్రీయ గ్రంథాలయం మరియు కన్వొకేషన్ హాల్ దగ్గర నిర్వహించారు లైబ్రరీ వెనుక భాగంలో ఉన్న చెట్ల పొదలను పిచ్చి మొక్కలను తొలగించారు తరువాత కాన్వకేషన్ హాల్ మరియు లైబ్రరీకి మధ్యలో ఉన్న పిచ్చి మొక్కలను ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను ముళ్లపదలను పూర్తిగా తొలగించి వేశారు ఈ కార్యక్రమాన్ని కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ నరసింహారావు గారి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్, ఎంఏ సోషియాలజీ, ఎంఏ హిందీ, ఎంఏ సోషల్ వర్క్ విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎకో ఫ్రెండ్లీ, సోషల్ ఫ్రెండ్లీ వాతావరణం ఎప్పుడూ ఉంటుందని ఆ క్రమంలో లైబ్రరీ పరిసర ప్రాంతాలలో కంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మరియు యూనివర్సిటీని సందర్శించడానికి వస్తున్నటువంటి ప్రజానీకానికి స్వచ్ఛత వాతావరణం ఉండే విధంగా ఎల్లప్పుడూ ఆంధ్ర యూనివర్సిటీ పచ్చ తోరణంల కళకళలాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధముగా జాతీయ సేవా పథకం పని చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వాలంటీర్స్ కుమారస్వామి, తేజస్విని, సాయి, పార్వతి, లావణ్య, కళ్యాణ్ వనం, మహాలక్ష్మి, యాదగిరి, సౌరబ్ మొదలగు వారు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

కొండవాలు ప్రాంతాలలో మంచినీటి పైపులైన్ల పనులకు శ్రీకారం....

ఐదో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర - పీఎం పాలెం : పేదవాడికి మేలు జరిగేటట్లు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్మని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లిహేమలత అన్నారు.గౌరవ భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహాయ,సహకారంతో వార్డ్ సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ మొల్లి హేమలత చేస్తున్న భగీరథ ప్రయత్నం సఫలీకృతం అయ్యింది. గత ప్రభుత్వంలో ఎండమావిగా మిగిలిన స్థానిక 5వ వార్డ్ కొండవాలు ప్రాంతమైన స్వయంకృషినగర్, వికలాంగులకాలనీ, కార్పెంటర్స్ కాలనీ... ప్రజల చిరకాల కోరిక, దశాబ్దాల త్రాగునీటి సమస్యకు కార్పొరేటర్ హేమలత చొరవతో... శాశ్వత పరిష్కారం దొరికింది. శనివారం సుమారు 60లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కొండవాలు ప్రాంతాలలో నీటి పైపులైన్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంతో స్థానిక మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు వారి ఆశీస్సులతో 5వ వార్డును జీవీఎంసీ లోనే ఆదర్శవార్డుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని అన్నారు. గత వారంలోనే 10.కోట్లు20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. గుత్తయదారులకు నాణ్యత పాటిస్తూ పనులు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు.నేను గత కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీలన్నీ దాదాపు పూర్తి చేయగలిగానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నాగోతీ వెంకట సత్యనారాయణ, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, జనసేనా అధ్యక్షులు దేవర శివ,తెలుగు యువత అధ్యక్షులు కొండవ రాజు, బోని నరసింహమూర్తి, సూర్య, శివ, ఆనంద్, సాయిబాబు, బి.ఈశ్వరరావు, జనసేన నాయకులు శ్రీకాంత్, సతీష్, సూరిబాబు, శ్రీను, ఈశ్వరరావు, మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, అరుణ స్థానిక టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : మినీ సెంటర్లను మెయిల్ సెంట్రల్ గా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, 42 రోజుల సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలకు జీవోలు, సర్క్యులర్లు విడుదల చేయాలని, వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని కోరుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నప్పటికీ నేటికీ అంగన్వాడీలకు మేలు జరిగే ఒక్క పని కూడా చేయలేదని, బడ్జెట్ సమావేశాల్లో కూడా అంగన్వాడీల గురించి ఒక ప్రస్తావన కూడా లేదని, రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్న అంగన్వాడీలకు నిరాశ మిగిలిందని ఆ యూనియన్ నేతలు అభిప్రాయపడ్డారు. అన్నిటికన్నా ముఖ్యంగా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చే జీవో కూడా ఇవ్వకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చి, మేము లేవనెత్తిన అన్యాయమైన ప్రతి సమస్యను పరిష్కారం చేయాలని యూనియన్ గా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐద్వా ఆల్ ఇండియా కార్యదర్శి ఎస్ పుణ్యవతి, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మద్దతిచ్చి మాట్లాడారు. సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి మణి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటలక్ష్మి, దేవి, యూనియన్ గౌరవ సలహాదారు బృందావతి, కోశాధికారి కే పద్మావతి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభారాణి, యూనియన్ జిల్లా నాయకులు నర్సిమ్మ, కృప రాణి, సరస్వతి, శ్రీదేవి తదితరులు నాయకత్వం వహించారు.

సర్వే నెంబర్ 275లో 4460 చదరపు గజాలు స్వాధీనం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంకు చెందిన భూములకు సంబంధించి ఇప్పటికే హైకోర్టులో ఉన్న కేసులు డిస్మిస్ అయినందున సదర్ కేసుల్లో సీతమ్మధార ఏరియాకు చెందిన 275 సర్వే నెంబర్లు సుమారు పది ఎకరాలు మరియు 275 సర్వే నెంబర్ లోనే మరో 4460 చదరపు గజాలు భూములకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం దేవస్థానంకు అనుకూలంగా ఉత్తర్వులు వచ్చింది. సదరు ఉత్తర్వులపై ఆక్రమణదారులు రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానము నందు %బ్రొ% దా ఖలు చేశారు. సదరు రిట్ పిటిషన్‌ను ఉన్నత న్యాయ స్థానము వారు డిస్మిస్ చేసి యున్నారు. సదరు భూమిని స్వాధీనం చేసుకొనుటకు న్యాయపరమైన అడ్డంకులు తొలగి యున్నందున ఈ రోజు అనగా ది.16.11.2024న, కోర్ట్ ఉత్తర్వులు అమలు పరుచుటలో భాగముగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వెండ్ర త్రినాధరావు అధ్వర్యంలో దేవస్థానం ల్యాండ్ ప్రొటెక్షన్, ల్యాండ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కె.గీతాంజలి మరియు సీనియర్ న్యాయవాది ఎన్‌విఎస్ ప్రసాద్ వర్మ (దేవస్థానం స్పెషల్ లీగల్ సెల్) దేవస్థానం న్యాయ విభాగపు సహాయ కార్య నిర్వహణాధికారి రమణమూర్తి ల్యాండ్ ప్రొడక్షన్ సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు డిఈ హరి దేవదాయ సిబ్బంది సమక్షములో సుమారు 65 కోట్లు విలువ గల భూమిని స్వాధీనం చేసుకుని ఆ స్థలము నందు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడమైనది ఇకపై దేవస్థానం భూములను ఎటువంటి ఆక్రమణలు జరిగిన చట్టరీత్య తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దేవస్థానం కార్యనిర్వహణాధికారి హెచ్చరించారు. ఈ కేసులు వాదించిన సీనియర్ న్యాయవాది దేవస్థానం స్పెషల్ లీగల్ సెల్ అడ్వకేట్ ఎన్.వి.ఎస్. ప్రసాద్ వర్మను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అభినందించారు.

నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే అవకాశాలు విస్తృతం అవుతాయి

విశాలాంధ్ర - విశాఖపట్నం : కెరియర్ కౌన్సిలింగ్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఇంటర్ ప్యునర్షిప్ లో అవకాశాలు అనే అంశంపై ఏయు రాజనీతి, ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమనందం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాంతీయ ఉపాధి అధికారి, జోన్ 1 టి.అనిల్ కుమార్ హాజరయ్యారు. రాజనీతి, మరియు ప్రభుత్వ పాలనా శాస్త్రం చదువుతున్న విద్యార్థులు యునైటెడ్ నేషన్ ఆర్గనైజేషన్స్ నుంచి నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ వరకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునో వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ప్రాజెక్టులను ఏ విధంగా వినియోగించు కోవాలి, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడం కోసం విద్యార్థులు కాలానగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో అధికారులు తీసుకు వస్తున్న నూతన విధానాలు అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం employment.ap.gov.in మరియు ncp.gov.in అనే వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమనందం మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కు నూతన విధానాలను తీసుకువస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని వాటిని ఉపయోగించుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రాజకీయ విశ్లేషకులుగా ప్రభుత్వ పాలసీ విశ్లేషకులుగా మంచి భవిష్యత్తు ఉంటుందని ఇటువంటి అవకాశాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ హరిబాబు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రత్నరాజు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ దంతేశ్వర్, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్య కోరల్లో సముద్ర తీరం..ఆందోళనలో మత్స్యకారులు

గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు ఆవేదన

విశాలాంధ్ర - భీమిలి : ఒకపక్క సముద్ర తీరం కబ్జా దారుల కబంద హస్తాల్లో నలిగిపోతుంటే, మరో పక్క వివిధ రకాల కెమికల్ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యపూరిత వ్యర్థాలు కారణంగా తీర ప్రాంతాన్ని భ్రష్టుపట్టిస్తున్నా అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటని మత్స్యకారుల నాయకుడు, గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు ప్రశ్నించారు.విశాఖ జిల్లా మత్స్యకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భీమిలి జోనల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహర దీక్షల్లో భాగంగా మూడవరోజు శిబిరాన్ని ఉద్దేశించి గంటా నూకరాజు మాట్లాడారు. ప్రశాంతతకు, కాలుష్య రహిత పట్టణంగా గుర్తింపు పొందిన భీమిలి - విశాఖ బీచ్ తీరంలో కూడా కబ్జాదారులు ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. అంతే కాకుండా కెమికల్ పరిశ్రమలు వెదజల్లే కాలుష్య వాయువు, వ్యర్థాలు కారణంగా మత్స్య సంపద నశించడంతో మత్స్యకారులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న మత్స్యకారుల జీవితాలను కొంతమంది వ్యక్తిగత స్వలాభం కోసం తీరాన్ని నాశనం చేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కించడం సరైనది కాదని అన్నారు. చివరకు స్మశానవాటికలను కూడా ఆక్రమించి మత్స్యకారుల జీవితాలను గందరగోళంలో పడేసారని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించాలని మత్స్యకారుల న్యాయమైన డిమాండులను నెరవేర్చాలని కోరారు. మధర్ కళాశాల ప్రిన్సిపాల్ చీకటి రమేష్ శిబిరం వద్దకు వచ్చి మత్స్యకారులకు సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడారు. మత్స్యకారులను తీరంలో జీవించే హక్కును కాలరాస్తున్నారని అన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి ఇంత దౌర్జన్యం తీరంలో చేస్తున్నా ఎందుకు అధికారులు పూర్తి స్థాయిలో స్పందించలేక పోతున్నారని అన్నారు. న్యాయమైన మత్స్యకారుల డిమాండ్‌లను ఆమోదించి వారికి న్యాయం చేయాలని అన్నారు. మాట్లాడిన వారిలో గ్రామాభివృద్ధి సేవాసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరాబు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు ఉన్నారు. కోశాధికారి బర్రి కొండబాబు, గ్రామ పెద్దలు వాసుపల్లి గరగయ్య, వాసుపల్లి నర్సింగరావు, పుక్కళ్ళ ఎల్లాజీ, వాసుపల్లి దాసు, సభ్యులు పుక్కళ్ళ అమ్మోరు, నొల్లి రమణ, పీరుపిల్లి రమేష్, వాసుపల్లి హరిబాబు, దూడ సోములు, వాసుపల్లి భార్గవ్, అల్లిపిల్లి గురువులు, అల్లిపిల్లి అశోక్, వాసుపల్లి శరత్ చంద్ర, వాసుపల్లి అప్పన్న, వాసుపల్లి వంశీ, శీరం ఎల్లాజీ, కారి నానాజీ, రాగతి తాతరావు, వాడమొదలు వీరన్న, శీరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ మూడో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆంధ్ర విశ్వ విద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో నేటి నుంచి మొదలైన మూడో సెమిస్టర్ పరీక్షల్ని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ.నర సింహరావు నేడు స్వయంగా పర్యావేక్షించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని విభాగ ఆచార్యులకు సూచించారు.